క్లుప్తంగా

పంచాయతీగా ప్రకటించాలి

కేటీదొడ్డి: ఇర్కిచేడు తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ప్రకటన చేయాలని తాలుక బంజర సేవా సంఘ అధ్యక్షుడు లోకేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు డీపీఓకు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. గతంలో హైదారబాద్‌లో ప్రజాపాలనలో భాగంగా ప్రజాభవన్‌లో ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అధికారులు పరిశీలించి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని పేర్కొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ధరూరు : నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటును శుక్రవారం మండల కేంద్రంలో గద్వాల తాలుకా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుర్వ రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు వెంకటేష్ నాయుడు, బరాస ఆంజనేయులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో పండ్లు పంపిణీ

ధరూరు : బీఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకుడు బాసు హనుమంతు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ధరూరు బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్ నాయుడు, రవీందర్ నాయుడు, అబ్రహం, వెంకటన్న, బాలు తదితరులు పాల్గొన్నారు.

గట్టులో..

గట్టు : బీఆర్ఎప్ నేత బల్గెర హనుమంతునాయుడు జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగడిబస్వరాజు, నూర్‌పాష, రామునాయుడు, రాజునాయుడు, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేయాలి

అలంపూర్ : పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పని చేయాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆంజనేయులు అన్నారు. అలంపూర్ పట్టణానికి చెందిన అబ్దుల్లా షాఖాద్రి ముస్లిం యువకులతో కలిసి శుక్రవారం టీడీపీలో చేరారు. ఆంజనేయులు వారికి కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు బీవీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు అయ్యప్ప స్వాములు

రాజోళి : మండల కేంద్రం రాజోళి నుంచి అయ్యప్ప స్వాములు శుక్రవారం శబరిమల బయలుదేరారు. మండల కేంద్రంలోని భ్రమరాంబ ఆడివేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇరుముడి ధరించారు. కార్యక్రమంలో స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

రేపు రక్తదాన శిబిరం

అలంపూర్ : ఈ నెల 12న రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు శ్రీవివేకానంద యూత్ సొసైటీ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా అలంపూర్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలియజేశారు. రక్తదానం చేయదలచిన వారు 96406 40200, 95500 79004 సంప్రదించాలని పేర్కొన్నారు.

13న అంతర్రాష్ట్ర భజన పోటీలు

ఎర్రవల్లి : మండల పరిధిలోని బి. వీరాపురం గ్రామంలో అభయాంజనేయస్వామి రథోత్సవం సందర్భంగా 13న అంతరాష్ట్ర భజన పోటీలు నిర్వహించనున్నట్లు భక్త మండలి సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన టీమ్ సభ్యులు ముందుగా రూ. 200 ప్రవేశ రుసుము చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 95423 51616, 90529 60254ను సంప్రదించాలని పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మల్దకల్: రెండు మోటార్ సైకిళ్లు ఢీకొన్న ఘటనలో వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్‌ఐ నందికర్ తెలిపారు. దాసర్‌పల్లికి చెందిన బోయ నాగప్ప(58), ఉలిగేపల్లి గ్రామానికి నర్సింహులు గతనెల 23న మోటార్ సైకిళ్లపై వస్తుండగా ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాదంలో నాగప్ప తీవ్రంగా గాయపడ్డాడు. హైదరాబాద్ గాంధీ ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

గంగమ్మ గుడికి విరాళం

శాంతినగర్ : వడ్డేపల్లి మండల పరిధిలోని కొంకల గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం కమిటీ నాయకులు అయిజ మండలం తొత్తినోనిదొడ్డి గ్రామంలో నిర్మిస్తున్న గంగమ్మ గుడికి రూ.40,120 విరాళాన్ని శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో కొంకల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బడేసాబ్, ఉపాధ్యక్షుడు కృష్ణ, సెక్రటరి గడ్డం మునిస్వామి, దొడ్డి ముదిరాజ్, రాముడు పాల్గొన్నారు.



గద్వాల కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు



ఉండవెల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా కల్యాణ మహోత్సవం



రాజోళిలో ఉత్తర ద్వార దర్శనం కోసం బారులు తీరిన భక్తులు



గట్టులో స్వామి వారిని దర్శంచుకుంటున్న భక్తులు



ఉత్తనూరులో రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

ఉత్తర ద్వారం.. ముక్తికి మార్గం

- భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పూజలు

సాక్షి నెట్‌వర్క్ : వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా పలు ప్రముఖ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వారం గుండా కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే సకల పాపాలు తొలగుతాయన్న భక్తుల నమ్మకంతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి. పలుచోట్లు రథోత్సవం, అభిషేకాలు, కుంకుమ పూజలు, పుష్పాభిషేకం , అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గోవింద నామ స్మరణ ఆలయాల్లో మార్మోగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయుడు, మాజీ సర్పంచ్ యుగంధర్, మాజీ ఎంపీటీసీ అలేఖ్య, రిటైర్డ్ ఎంఈఓ సత్యనారాయణ, రిటైర్డ్ హెచ్‌ఎం గోవిందప్ప, కృష్ణమూర్తి, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



మానవపాడులోని మాధవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు



బీచుపల్లిలో కోదండరామస్వామిని దర్శించుకుంటున్న భక్తులు



ఆదిశిలా క్షేత్రంలో బీఆర్‌ఎస్ నాయకులు



రాజోళి వైకుంఠ నారాయణ స్వామి ఆలయం వద్ద భక్తుల సందడి



ఉత్తనూరు ధన్వంతరి వేంకటేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

రైతులకు మేలు చేయడం లేదు

రాజోళి : ఆర్‌డీఎస్‌కు నీరు మేమే తెచ్చామంటూ అధికార, ప్రతిపక్ష పార్టీలు బీరాలు పలకడమే తప్పా రైతులకు మేలు చేయడం లేదని ఆర్‌డీఎస్ ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌డీఎస్ కెనాల్‌కు నీరు అందకపోవడంతో నీటి సంఘం మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం తుమ్మిళ్ల లిఫ్ట్ వద్ద రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో కెనాల్‌లో నీరు విడుదల చేసేందుకు పోటీ పడిన నాయకులు ఇప్పుడెందుకు ముందుకు వచ్చి నీరు తీసుకురాలేకపోతున్నారన్నారు. ఎక్కువ మొత్తంలో నీటిని విడుదల చేసే విధంగా నాయకులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం పంటలు ఎండుతున్న కూడా నీరు రాకపోవడంపై నిరాశతో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ విధంగా నిర్లక్ష్యంగా నాయకులు ఉంటే పెద్ద ఎత్తున ధర్నాలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.



తుమ్మిళ్ల లిఫ్టు వద్ద నిరసన తెలుపుతున్న రైతులు

సమస్యల పరిష్కారానికి కృషి

అలంపూర్ : నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. అలంపూర్ చౌరస్తాలోని క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆశా కార్యకర్తలు వారి సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించాలని ఎమ్మెల్యేకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం ఫిక్స్‌డ్ వేతనంగా రూ.18 వేలు ఇవ్వాలని వినతిలో కోరారు. ఏఎన్‌ఎం శిక్షణ పొందిన ఆశ కార్యకర్తలకు ఏఎన్‌ఎంగా పదోన్నతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరిలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆశా కార్యకర్తల సమస్యలను ప్రస్తావించి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆశాల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి డిమాండ్ల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ఆశా కార్యకర్తలు

క్రీడాకారులు నైపుణ్యాన్ని ప్రదర్శించాలి

మల్దకల్ : సంక్రాంతి పండుగ నేపథ్యంలో శుక్రవారం మండలంలోని పాల్వాయి, ఎల్కూరు గ్రామాల్లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత టోర్నమెంట్ ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. తాము ఎంచుకున్న క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రామక్రిష్ణ, వెంకటేష్, జగదీష్, నర్సింహులు, తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఆదిశిలా క్షేత్రంలో పూజలు..

ఆదిశిలా క్షే త్రం స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, అర్చకులు ఆమెకు సాదర స్వాగతం పలికారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.



పాల్వాయిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత

గద్వాలటౌన్ : ప్రతి క్రీడాకారుడికి క్రీడాస్ఫూర్తి ముఖ్యమని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని 23వ కౌన్సిలర్ అనిత నర్సింహులు ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగుపేట ప్రీమియర్ లీగ్ సీజన్- 2 క్రికెట్ పోటీలను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో కబీర్‌దాసు నర్సింహులుతదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో పన్నుల వసూళ్లు

అలంపూర్ : మున్సిపల్ అధికారులు శుక్రవారం ఇంటింటికి వెళ్లి పన్ను వసూళ్లు చేపట్టారు. మున్సిపాలిటీలో మొత్తం అసెస్మెంట్‌లు 3534 ఉన్నట్లు తెలిపారు. పన్ను వసూళ్ల డిమాండ్ రూ. 48.03 లక్షలుగా ఉందని.. రూ.22.84 లక్షల వరకు వసూళ్లు చేసినట్లు పేర్కొన్నారు. ఇంకా రూ.25.19 లక్షల బ్యాలెన్స్ ఉన్నట్లు తెలియజేశారు.



వైభవంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

ఇటిక్యాల : మండల పరిధిలోని పెద్దదిన్నె శ్రీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా జరిగాయి. ఉత్సావాల్లో భాగంగా మూడో రోజు వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఆలయంలో భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. అదే విధంగా విష్ణుసహస్రనామ పారాయణం, స్నానార్చనలు, నిత్యహోమాలు, ప్రభోత్సవం, బలిహరణం, పూర్ణాహుతి, నివేదన, హారతి, తీర్థగోష్టి వంటి క్రతువులు నిర్వహించారు. ఈ సందర్భంగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, మాజీ జెడ్పీచైర్‌పర్సన్ సరిత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోయిల్‌దిన్నెకు చెందిన ఈశ్వర్‌రెడ్డి రాసిన ఆలయ చరిత్రకు సంభందించిన పుస్తకాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జోగుళాంబ ఆలయ ధర్మకర్త జోగుల సరస్వతి, కిషోర్, వావిలాల రంగారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు

108 సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

ఉండవెల్లి : 108 సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని 108 అంబులెన్స్ జిల్లా మేనేజర్ రత్నమయ్య అన్నారు. మండలంలోని అలంపూర్ చౌరస్తాలోని మండల 108 అంబులెన్స్‌ను పరిశీలించారు. వాహనంలోని పరికరాలు పరిశీలించి పలు సూచనలు చేశారు. సమాచారం అందిన వెంటనే స్పందించాలన్నారు. ప్రమాదానికి గురైన వారి వివరాలు రికార్డులో నమోదు చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయ్యాలని సూచించారు. 108 అంబులెన్స్ ప్రతిరోజు మండల కేంద్రంలోని పల్లెదవాఖానాలో అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ టెక్నిషియన్ కల్పన, పైలెట్ అశోక్ పాల్గొన్నారు.

ఎద్దుల బండిని ఢీకొట్టిన లారీ

ఉండవెల్లి : మండలంలోని జాతీయ రహదారిపై వెళ్తున్న ఎద్దుల బండిని గుర్తు తెలియని లారీ ఢీకొట్టింది. ప్రమాదంలో ఎద్దులకు, బండిపై ఉన్న ఇద్దరు వ్యక్తులకు గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. శుక్రవారం జాతీయ రహదారిపై ఉండవెల్లి సమీపంలో ఎద్దుల బండిపై ఉండవెల్లికి చెందిన ఈశ్వర్‌రెడ్డి, మద్దిలేటి వెళ్తున్న క్రమంలో వెనుక నుంచి గుర్తు తెలియని లారీ ఢీకొట్టింది. ప్రమాదంలో ఎద్దులకు గాయాలవడంతో ఈశ్వర్ రెడ్డి, మద్దిలేటికి తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరిని కర్నూల్ జనరల్ ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

త్రిదండి జీయర్ ధర్మ బోధనలు

శాంతినగర్ : త్రిదండి దేవనాథరామానుజ జీయర్ స్వామికి వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం, జిల్లెడుదిన్నె, తిమ్మాజిపల్లి గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. ధనుర్మాస ధర్మ ప్రచార పర్యటనలో భాగంగా ఆయా గ్రామాల్లోని ఆలయాలను దర్శించారు. తిమ్మాజిపల్లిలో ఆంజనేయస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జీయర్ స్వామి ధర్మంపై ప్రవచనాలు వినిపించారు. కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు. తరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రైతు సంబరాలు

గట్టు : మండల పరిధిలోని రాయాపురంలో శుక్రవారం రైతు సంబరాలు ఘనంగా నిర్వహించారు. గోకారమయ్య ఉర్సు సందర్భంగా ఎడ్ల బండ్ల గిరక పోటీలను మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రంగస్వామి, గొర్ల జనార్దన్, గొర్ల మహాదేవ్, కావలి సిద్దు, గొర్ల వెంకటేష్, మాజీ సర్పంచ్ సెడ్రిక్ తదితరులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం.. కేసు నమోదు

గద్వాల క్రైం: బాలిక అదృశ్యమైన ఘటన గద్వాల పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ కల్యాణ్‌కుమార్ కథనం మేరకు.. పట్టణానికి చెందిన ఓ మైనర్ బాలిక గురువారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లింది. మధ్యాహ్నం వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తెలిసిన బంధువులు, స్నేహితులను వాకబు చేయగా ఎలాంటి ఫలితం లేకపోయిందన్నారు. దీంతో శుక్రవారం బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

బాలల సంరక్షణకు పాటుపడాలి

ఎర్రవల్లి: బాలల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా జడ్జి గంటా కవిత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కోదండాపురం ప్రభుత్వ పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె హాజరై బాలల చట్టాలతో పాటు వారి సమస్యలు, తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహం జరిపిస్తే రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.లక్ష వరకు జరిమానా ఉంటుందన్నారు. ఆపదలో ఉన్న బాల,బాలికలు ఏ సమయంలోనైనా టోల్‌ఫ్రీ నంబర్ 1098ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ అమీర్‌పాష, ఎస్సై స్వాతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



కోదండాపురంలో మాట్లాడుతున్న జిల్లా జడ్జి కవిత

ఆదిశిలా క్షేత్రంలో సివిల్ జడ్జి పూజలు

మల్దకల్ : ఆదిశిలా క్షేత్రం స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని గద్వాల సీనియర్ సివిల్ జడ్జి గంటా కవిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, అర్చకులు జడ్జికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మధుసూదనాచారి, రవిచారి, సత్యారెడ్డి, విక్రంసింహారెడ్డి, రమేష్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, బాబురావు, అరవిందరావు, చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గోకారమయ్య ఉత్సవాల్లో ఎమ్మెల్యే

గట్టు : మండల పరిధిలోని రాయాపురంలో నిర్వహిస్తున్న గోకారమయ్య ఉర్సులో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. గురువారం రాత్రి విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్‌గౌడు, మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణనాయుడు, మాజీ ఎంపీటీసీ రంగస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

గద్వాలటౌన్ : సంక్రాంతి పండుగ గద్వాలలో ముందే సందడి చేసింది. పండుగను పురస్కరించుకుని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మైదానంలో విద్యార్థినులకు నిర్వహించిన ముగ్గుల పోటీలను డీఐఈఓ హృదయరాజు ప్రారంభించారు. విద్యార్థినులు భోగి, మకర, కనుమ ఇతివృత్తాలతో పాటు తెలుగు సంప్రదాయాలు కళ్లకు కట్టేలా ముగ్గులు తీర్చిదిద్దారు. విభిన్న వేషధారణలో పండుగ విశిష్టత చాటారు. గెలుపొందిన విద్యార్థినులకు మాజీ జెడ్పీటీసీ శ్యామల, ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఐద్వా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు..

ధరూరు : మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ కాన్సెప్ట్ స్కూల్, ఇండో ఇంగ్లీష్ పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఉపాధ్యాయులతో కలిసి చిన్నారులు వేసిన రంగురంగుల ముగ్గులు ఆకట్టుకున్నాయి. సంక్రాంతి గొబ్బెమ్మలు, ఆటలు, పాటలతో ప్రత్యేక కల్చరర్ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీఐఈఓ హృదయరాజు

విద్యార్థులకు మెటీరియల్ అందజేత

ధరూరు : మండల పరిధిలోని ర్యాలంపాడు యూపీఎస్ పాఠశాల విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్‌ను నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు శుక్రవారం అందజేశారు. నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవడంతోపాటు బాగా చదివి సీటు సంపాదించాలని సూచించారు. కార్యక్రమంలో శాంతన్న, ఈరన్న, భాస్కర్, కృష్ణ, రాజు పాల్గొన్నారు.



మెటీరియల్ అందజేస్తున్న నడిగడ్డ హక్కుల సంఘం నాయకులు

విద్యార్థులకు నైపుణ్య పరీక్షలు

అయిజ: స్వామి వివేకానంద 162 జయంతి సందర్భంగా మండలంలోని బింగుదొడ్డి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీజేపీ మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ హాజరయ్యారు. గెలుపొందిన విద్యార్థులకు స్వామి వివేకానంద జయంతి రోజు బహుమతులు అందజేయనున్నట్లు పాఠశాల హెచ్‌ఎం రామేశ్వరదాస్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలకృష్ణ, గోవర్ధన్, యదేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుని స్ఫూర్తితో ఎదగాలి

గద్వాలటౌన్ : స్వామి వివేకానందుని స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ప్రిన్సిపాల్ మీనాక్షి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వివేకానంద జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసాద్, అధ్యాపకులు ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.